18-04-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB
జయభేరి



## మరుబెనీతో పెట్టుబడులతో ఒప్పందం

జయభేరి, హైదరాబాద్ :

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలక పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకుంది. జపాన్కు చెందిన వ్యాపార దిగ్గజం మరుబెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేసేందుకు మరుబెనీ సంసిద్ధమైంది. టోక్యోలో మరుబెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి ని కలిసి, ఫ్యూచర్ సిటీలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. మరుబెనీ రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును చేపట్టనుంది.

...మిగతాది 2 లో

### రేవంత్ రెడ్డి లాంటి పిచ్చి సన్నాసి తప్ప..
# చెరువును ఎవడూ తాకట్టు పెట్టడు




- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలి
- అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**రేవంత్ చేసిన 10 వేల కుంభకోణం మీద తాము చెప్పిందే నిజమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హెచ్సీయూ భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందని వారం రోజుల క్రితమే చెప్పామన్నారు. సుప్రీంకోర్టు సాధికార కమిటీ హెచ్సీయూ భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.**

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 17:

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'బుధవారం నాటి సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఉన్నాయి. అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్న వారికి నిన్నటి సుప్రీం కోర్టు తీర్పు ఒక గుణ పాఠం. సుప్రీంకోర్టు ఆదేశాలతో వేరే ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవాడు. కానీ రేవంత్ రెడ్డికి సిగ్గు లేదు కాబట్టి దులుపుకొని పోతున్నడు. హెచ్సీయూ భూముల కోసం పోరాడిన విద్యార్థులు, సామాజికవేత్తలకు అభినందనలు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు. కంచగచ్చిబౌలి భూమి వర్సిటీ ఆధీనంలో ఉన్నదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సాధికార కమిటీ చెప్పింది. ఆ భూములపై సుప్రీంకోర్టు చొరవ తీసుకోవాలని సూచించింది. 10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే పూర్తిస్థాయి విచారణ జరగాలి. ప్రధాని మోదీ ఒక్కోచోట ఒక్కోరకంగా మాట్లాడుతారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తున్నదని అన్నారు. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. సెంట్రల్ వర్సిటీ భూముల్లోకి ప్రభుత్వం బుల్డోజర్లను పంపి విధ్వంసం సృష్టిస్తున్నదని మోదీ చెప్పారు. హెచ్సీయూ భూములపై రేవంత్ రెడ్డి చేసిన కుంభకోణంపై మోడీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?. సుప్రీంకోర్టు నియమించిన సాధికార

...మిగతాది 2 లో



## మందు బాబులకు షాక్
### మళ్లీ పెరగనున్న మద్యం ధరలు..?

జయభేరి, హైదరాబాద్ :

మందుబాబులకు షాకింగ్ న్యూస్.. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీప్ లిక్కర్ మినహాయించి.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు సమాచారం. ప్రతి లిక్కర్ బాటిల్పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.రెండు, మూడు విధానాల్లో లిక్కర్ ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఏయే విధానం ద్వారా ఎంత ఆదాయం ప్రభుత్వానికి పెరుగుతుందో కూడా ఆ నివేదికల్లో వెల్లడిస్తారు.

...మిగతాది 2 లో

...మిగతాది 2 లో

## బంగారం.. ..లకారం

## ప్రతిపక్షాలకు లోకేష్.. మోడల్



- రాజకీయాల్లో ఎత్తు పల్లాలు ఉంటాయి. గెలుపోటములు కూడా ఉంటాయి. ఇవన్నీ పార్టీలకు వర్తిస్తాయి. దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో అందరికీ తెలిసిందే.

జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 17:

2014 వరకు ఆ పార్టీ హవా నడిచింది. అటు తరువాత బిజెపి శకం ప్రారంభం అయింది. వరుసగా మూడుసార్లు కేంద్రంలో అధికారంలోకి వచ్చింది బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ. అయితే ఇప్పటికీ బీజేపీ హవా నడుస్తూనే ఉంది. అయితే ఇది ఎల్లకాలం ఉంటుందని చెప్పలేం. మొన్నటి వరకు తెలంగాణలో అధికారంలో ఉంది బిఆర్ఎస్. కానీ సార్వత్రిక ఎన్నికల్లో బోణీ కొట్టలేకపోయింది. ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని బలంతో ఉండేది. కానీ మొన్నటి ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. అంతెందుకు మొన్నటి వరకు

...మిగతాది 2 లో



## మోడీ షెడ్యూల్ ఇదే

జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 17:

ప్రధాని నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రాబోతున్నారు.. ఈ మేరకు పీఎంవో షెడ్యూల్ను ఖరారు చేసింది. ప్రధాని ఏపీ పర్యటనలో భాగంగా రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాల పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. నరేంద్ర మోదీ మే 2న ఢిల్లీ నుంచి బయల్దేరి గన్నవరం విమానాశ్రాయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయల్దేరి అమరావతికి చేరుకుని.. సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు. ప్రధాని మోదీ హాజరయ్యే కార్యక్రమంలో భాగంగా భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది ప్రభుత్వం.ప్రధాని మోదీ హాజరయ్యే అమరావతి పనుల శంకుస్థాపన కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం.. అమరావతి సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఇప్పటికే ఎంపిక చేసింది. అక్కడి నుంచే పనులు పునః ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి, బహిరంగ సభకు ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, కృష్ణా,

...మిగతాది 2 లో





## పాదయాత్రకు రెడీ అవుతున్న కవిత

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 17:

రాజకీయాల్లో ఓ సక్సెస్ ఫార్ములా ఉంటుంది. ఓ ఫార్మాట్ ఉంటుంది. ఆ ఫార్ములా, ఫార్మాట్లలో ఎవరైనా ప్రయత్నిస్తే.. విజయం సాధిస్తే.. అదే దారిని మరికొందరు ఎంచుకుంటారు. ఏపీలో నారా లోకేష్ అనుసరించిన ఫార్ములా, ఫార్మాట్ను ఇప్పుడు తెలంగాణలో కవిత ఎంచుకుంటున్నారు. ఏపీలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ అని ఓ పుస్తకం పట్టుకుని ప్రచారం చేశారు. అందులో చట్టాన్ని ఉల్లంఘించిన వారి పేర్లు రాశానని

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## చెరువును ఎవడూ తాకట్టు పెట్టడు

కమిటీ హెచ్‌సీయూ భూములపై కుంభకోణం జరిగిందని, విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని నిన్న నివేదిక ఇచ్చింది. ఈ కుంభకోణంపై మా పార్టీ తరపున అన్ని ఆధారాలతో సహా లేఖ రాశాం. మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఈ కుంభకోణంపై విచారణకు ఆదేశించాలి. లేదంటే మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని మేమే కాదు తెలంగాణ ప్రజలు కూడా అనుకుంటారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి. ప్రభుత్వ ఉత్తర్వులను టీజీఐఐసీ తుంగలో తొక్కిందని సాధికార కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. చెరువలను కూడా తనఖా పెట్టారని నివేదికలో పేర్కొంది. రేవంత్ రెడ్డి లాంటి పిచ్చి సన్నాసి తప్ప చెరువును ఎవడు తాకట్టు పెట్టడు. రేవంత్ ప్రభుత్వాన్ని కాపాడేందుకు బీజేపీ నేతలు ఎందుకు ప్రయత్నిస్తున్నారని' ప్రశ్నించారు.వన్యప్రాణులు చనిపోయాయంటే ఏఐ వీడియోలంటూ కేసులు పెట్టారు. రేవంత్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు, పోలీసుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం. కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. ఆర్థిక దోపిడీ, పర్యావరణపై దాడి విషయంలో ప్రధాని మోదీ స్పందించాలి. చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి బయటకు వచ్చి మాట్లాడాలి. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై 'రేవంత్ రెడ్డి ఐదేండ్లు అధికారంలో ఉండాలి. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే కర్మ మాకు లేదు. ప్రజలకు కోపం వస్తే బంగ్లాదేశ్‌లో లాగా వాళ్లే రోడ్డెక్కి ప్రభుత్వాన్ని తొక్కుతారు. పెద్ద పెద్ద నియంతలే కొట్టుకుపోయారు.. రేవంత్ రెడ్డి ఎంత?. ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం. మా దగ్గర కూడా ప్రజలు వచ్చి ప్రభుత్వాన్ని కూల్చేయాలని చెప్తున్నారు. కానీ ఈ ఐదేండ్లు రేవంత్ రెడ్డే అధికారంలో ఉండాలి. అప్పుడే ఇంకో 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలంటే భయపడతారు. ఫార్ములాఈ కేసులో మంత్రిగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు తాను ఎప్పుడూ అధికారులను బలిపశువులను చేయలేదు. రాజకీయం అంటే అట్ల చేయాలి.. అంతే కానీ మంచి జరిగితే నాది చెడు జరిగితే అధికారుల మీద నెట్టే కుసంస్కారం మా పార్టీకి లేదు' అని కేటీఆర్ అన్నారు.

## పాదయాత్రకు రెడీ అవుతున్న కవిత

అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటానని చెప్పేవారు. చర్యలు తీసుకోరేమో అన్న డౌట్ వద్దని చంద్రబాబు మంచి వారే కానీ తాను మాత్రం మూర్ఖుడినని చెప్పేవారు. ఈ మాటలు క్యాడర్ మనసుల్లోకి వెళ్లిపోయాయి. ఆయన ఇమేజ్ పెరిగింది. విజయం కూడా లభించింది. ఇప్పుడు తెలంగాణలో కల్వకుంట్ల కవిత కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేస్తున్నారు. ఇలాంటి రాజకీయమే చేస్తున్నారు. కవిత తమ పార్టీ రంగు అయిన పింక్ బుక్ పేరుతో రాజకీయం చేస్తున్నారు. అలాగే కేసీఆర్ మంచోడే కానీ.. తాను కాస్త రౌడీ టైప్ అని స్వయంగా చెప్పుకున్నారు. తెలంగాణ రాజకీయాలు ఎన్నికల మూడ్ లోకి వెళ్లిపోయిన సూచనలు కనిపిస్తున్నాయి. కవిత తమ పార్టీ నేతలకు భరోసా ఇవ్వడానికి, ధైర్యం చెప్పడానికి... కాంగ్రెస్ నేతలను బెదిరించడానికి లోకేష్ చూపిన మార్గాన్ని ఎంచుకున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. కవిత ప్రకటన వైరల్ గా మారింది. బీఆర్ఎస్ సభకు వెళ్తే ఊరుకునేది లేదని హెచ్చరికలు వస్తున్నాయని పార్టీ నేతలు ఆమెకు చెప్పడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. గతంలో లోకేష్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని కొంత మంది గుర్తు చేసుకుంటున్నారు. లోకేష్ తరహా రాజకీయం చేస్తున్న కవిత.. పాదయాత్ర ఆలోచన కూడా చేస్తే బాగుంటుందని బీఆర్ఎస్ నేతసలు అనుకుంటున్నారు. అయితే ఇప్పటికే కేటీఆర్ పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. వచ్చే ఏడాది ఆయన పాదయాత్ర ఉంటుంది. అందుకే కవిత ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వరకూ అంటే తనకు బాధ్యత ఇచ్చిన జిల్లా వరకూ పాదయాత్ర చేసే ఆలోచన చేయవచ్చని అంచనా వేస్తున్నారు. లోకేష్ ఫార్ములా మొత్తానికి అందర్నీ ఆకట్టుకుంటోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ నేతలకు హెచ్చరించారు. తాము పింక్ బుక్ లో అన్ని పేర్లు నమోదు చేసుకుంటున్నామని, అధికారుల నుంచి రాజకీయ నేతల పేర్ల వరకూ నమోదు చేసుకుంటున్నామని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తమ పార్టీ కార్యకర్తలను, నేతలను వేధించిన వారిని వదిలపెట్టే ప్రసక్తిలేదని కవిత హెచ్చరించారు. రజతోత్సవ సభకు... వరంగల్ లో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసిందని, ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటామని తెలిపారు. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదన్న కవిత బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదని ఎంఎల్సీ కవిత వ్యాఖ్యానించారు.

## ప్రతిపక్షాలకు లోకేష్.. మోడల్

ఫెయిల్యూర్ నాయకుడిగా ఉన్నారు నారా లోకేష్. అటువంటి నేత ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో యువ నేతలకు ఇన్స్పైర్ చేసే విధంగా మారారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. ఇబ్బందులను అధిగమించి నిలబడగలిగారు. ఒకప్పుడు లోకేష్ ఒక నాయకుడేనా అనే పరిస్థితి ఉండేది. ఆయన సమర్థతపై అందరిలోనూ అపనమ్మకం ఉండేది. సొంత పార్టీ నేతలే అనుమానించేలా ఉండేది. రాజకీయ ప్రత్యర్థులు అయితే అవమానాలతో రెచ్చిపోయేవారు. కానీ ఇప్పుడు ఆయన పరిస్థితి మారింది. తాను ఒక నాయకుడిగా నిరూపించుకున్నారు. పాలకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఓ పార్టీ భావి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకునే పనిలో ఉన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే లోకేష్‌కు మైనస్‌లు కంటే ప్లస్‌లే ఎక్కువగా ఉంటున్నాయి. తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కవిత ఇప్పుడు నారా లోకేష్‌ను ఫాలో అవుతున్నారు. ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ. అందుకే ఇప్పుడు ఆ పార్టీని బలోపేతం చేయడానికి కుటుంబ సభ్యులంతా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో కవిత ఇటీవల సంచలన ప్రకటనలు చేస్తున్నారు. పింక్ బుక్ రాసుకుంటున్నానని.. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే అందరి లెక్కలు తేల్చుతానని హెచ్చరిస్తున్నారు. తాను తన తండ్రి కెసిఆర్ మాదిరిగా మంచి దానిని కాదని.. తాను ఒక రౌడీ అని చెబుతున్నారు. అచ్చం 2024 ఎన్నికల కు ముందు నారా లోకేష్ చెప్పిన మాదిరిగానే కవిత కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా కవిత చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. లోకేష్ కు కాపీ కొడుతున్నారు అని కామెంట్స్ వినిపిస్తున్నాయి. 2019లో అధికారంలోకి వచ్చింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. అంతులేని విజయంతో ఆ పార్టీ టిడిపి అంతు చూడాలని భావించింది. కేసులతో భయపెట్టింది. అరెస్టులతో ఉక్కు పాదం మోపింది. ఆ సమయంలోనే నారా లోకేష్ పాదయాత్ర చేశారు. రెడ్ బుక్ అంటూ కొత్త ప్రకటన చేశారు. అన్ని ఆ బుక్ లో రాసుకుంటున్నానని.. తప్పకుండా దీనిపై చర్యలు ఉంటాయని చెప్పారు. చెప్పిన మాదిరిగానే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలను టార్గెట్ చేస్తున్నారు. తనదైన శైలిలో విరుచుకుపడుతున్నారు. గతంలో టిడిపి విషయంలో తప్పులు చేసిన ఏ వైసీపీ నేతను విడిచి పెట్టడం లేదు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండే వారికి లోకేష్ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే కవిత తీవ్రస్థాయిలో లోకేష్ మాదిరిగా హెచ్చరికలు పంపారు. తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ అవుతోంది.

## మరుబెనీతో ఒప్పందం

ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో దశలవారీగా ప్రపంచ స్థాయి నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు రూపొందించింది. ఈ ఒప్పందానికి సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్పై సీఎం సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, మరుబెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ మరియు ఇతర మల్టీనేషనల్ కంపెనీలు హైదరాబాద్లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ఈ ఇండస్ట్రియల్ పార్క్ను అభివృద్ధి చేస్తారు. దీని ద్వారా రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించే అంచనా ఉంది. మరుబెనీ ఇండస్ట్రియల్ పార్క్ ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి సారిస్తుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు నైపుణ్య ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, ఫ్యూచర్ సిటీలో మరుబెనీకి స్వాగతం పలికారు. ఈ పార్క్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే తొలి ప్రాజెక్ట్ అవుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా తెలంగాణలో సుమారు 30,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు సృష్టించబడి, జీవనోపాధి మెరుగుపడుతుందని తెలిపారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ భారతదేశంలోనే తొలి నెట్ జీరో సిటీగా అభివృద్ధి చెందుతుందని, మరుబెనీ పెట్టుబడులకు ముందుకొచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు. భారత్‌జపాన్ స్నేహ బంధం దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను స్వస్థలంగా భావిస్తారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధిని విస్తరించేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఎంచుకున్న వ్యూహాలు, వారి దార్శనికతను మరుబెనీ నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దయ్ సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు తాము ఆసక్తిగా ఉన్నామని, అక్కడి అవకాశాలను వినియోగించుకునేందుకు ముందు వరుసలో ఉంటామని సకాకురా పేర్కొన్నారు.

# బంగారం.. లకారం

**బంగారం ధరలు కొత్త ఆల్‌టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. బుధవారం పది గ్రాముల పసిడి ధర రూ.98,000 మార్క్‌ను దాటింది. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల బంగారం ధర రూ. 1,650 పెరిగి రూ.98,100 కి చేరుకుంది. మొత్తానికి పసిడి ధర లక్షకు చేరువ అవుతోంది.**



అమెరికా, చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం పెరుగుతుండడంతో ప్రపంచ వ్యాప్తంగా బంగారం సురక్షితమై పెట్టుబడిగా భావించి ఇన్వెస్ట్ చేస్తున్నారు. పెరుగుతున్న బంగారం ధరలతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మరికొద్ది రోజుల్లో పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమవుతున్న క్రమంలో గోల్డ్ రేటు సరికొత్త రికార్డులను నమోదు చేస్తుండటం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. బంగారం ధర ఇదే రీతిలో పెరుగుతూ పోతే రాబోయే ఐదారు నెలల్లో రూ.లక్షన్నరకు చేరడం ఖాయమని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారం ధరలు భారీగా పెరగడానికి ప్రధాన కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయంగా ఆర్థిక ఉద్రిక్తతలు, అమెరికా, చైనా మధ్య అంతకంతకూ పెరుగుతున్న టారిఫ్ యుద్ధం కారణంగా గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయి. అధిక సుంకాలు, వస్తువులు, ఖనిజాల ఎగమతులపై ఆంక్షల ఫలితంగా అమెరికాలో టెక్ కంపెనీల షేర్లు, ప్రధాన సూచీలు నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా డాలర్ సూచీ 100 కంటే దిగువకు చేరడంతో సురక్షితమని భావించి బంగారం, వెండిపైకి పెట్టుబడులు తరలి వస్తున్నాయి. మరోవైపు అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గిస్తారనే అంచనాలూ బంగారం ధర పెరిగేందుకు దోహదం పడుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ ప్రకారం, నాడు 99.9 శాతం స్వచ్ఛత 10 గ్రా ముల బంగారం ధర రూ.96,450 కి చేరుకుంది. అయితే ఈ నెల 11న ఒక్క రోజే పసిడి ధర దాదాపు రూ.6,250 పెరిగింది. బుధవారం పది గ్రాముల పసిడి ధర మరుసటి రోజు రూ.1,650 పెరిగి రూ. 97,650కి చేరుకుంది. ఎంసిఎక్స్ మార్కెట్ల లో జూన్ డెలివరీకి గోల్డ్ ఫ్యూచర్ రూ. 1,984 (2.12 శాతం) పెరిగి రూ. 95,435కి చేరుకుంది. ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విపి అనలిస్ట్ జతీన్ త్రివేది మాట్లాడుతూ, మరోసారి బంగారం ధర గణనీయమైన వృద్ధిని సాధించిం ది. సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో కామెక్స్ గోల్డ్ 3,300 డాలర్లను దాటిందని అన్నారు. మరోవైపు కిలో వెండి ధర రూ.1900 పెరిగి రూ.99,400 కి చేరుకుంది. మంగళవారం నాడు కిలో వెండి ధర రూ.97,500 గా ఉంది. జనవరి 1 నుంచి చూస్తే బంగారం దాదాపు రూ. 18,710 (23.56 శాతం) పెరిగింది. జనవరిలో ఈ బంగారం పది గ్రాముల ధర రూ.79,390 గా ఉంది. అదే సమయంలో వెండి ధర కూడా రూ.10,558 పెరిగి కిలోకు రూ.86,017 నుంచి రూ.99,000కి చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధర రూ.1.10 లక్షలకు చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా, చైనా మధ్య పెరుగుతున్న వాణి జ్య యుద్ధం, మాంద్యం భయాల కారణంగా ఈ సంవత్సరం బంగారం ఔన్సుకు 3,700 డాలర్లకు చేరుకోవచ్చు. విదేశీ పెట్టుబడి బ్యాంకు గోల్‌డ్‌న్ శాచ్స్ ఈ అంచనాను విడుదల చేసింది. అంతర్జాతీయ ధరల ప్రకారం లెక్కిస్తే, భారతదేశంలో 10 గ్రా. బంగారం ధర రూ.1.10 లక్షల వరకు పెరగవచ్చు. పెట్టుబడిదారుల నుంచి పెరుగుతున్న డిమాండ్, ద్రవ్యోల్బణ ఆందోళనలు, భౌగోళికరాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ మాంద్యం వచ్చే ప్రమాదం పెరగడం వంటి కారణాల వల్ల ఇప్పటికే బంగారం కొత్త రికార్డు స్థాయికి చేరుకుంది. ఇటీవలి ధరల హెచ్చుతగ్గులు, స్థూల ఆర్థిక సంకేతాలు బంగారం ధర బుల్లిష్ ట్రెండ్‌కు దారితీస్తున్నాయని గోల్‌డ్‌మన్ సాచ్స్, యూబిఎస్ తెలిపాయి. సెంట్రల్

**బంగారం ధర గణనీయమైన వృద్ధిని సాధించిం ది. సురక్షితమైన పెట్టుబడిగా భావించడంతో కామెక్స్ గోల్డ్ 3,300 డాలర్లను దాటిందని అన్నారు. మరోవైపు కిలో వెండి ధర రూ.1900 పెరిగి రూ.99,400 కి చేరుకుంది. మంగళవారం నాడు కిలో వెండి ధర రూ.97,500 గా ఉంది. జనవరి 1 నుంచి చూస్తే బంగారం దాదాపు రూ. 18,710 (23.56 శాతం) పెరిగింది. జనవరిలో ఈ బంగారం పది గ్రాముల ధర రూ.79,390 గా ఉంది. అదే సమయంలో వెండి ధర కూడా రూ.10,558 పెరిగి కిలోకు రూ.86,017 నుంచి రూ.99,000కి చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధర రూ.1.10 లక్షలకు చేరుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.**

బ్యాంక్ కొనుగోళ్లు పెరగడం, సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి డిమాండ్ పెరగడం, పరిమిత సరఫరా సౌలభ్యం బంగారం ధరల పెరుగదలకు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. అమెరికా వాణిజ్య సుంకాల చర్యల కారణంగా ఈ నెల ప్రారంభంలో బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టి.. ఆ తర్వాత భారీగా పెరిగాయి. భారతీయ మార్కెట్లో బంగారం ధర లక్ష మార్క్ చేరువగా వచ్చింది. అంతర్జాతీయ బులియన్ మార్కెట్‌లో ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఔన్స్ 4,500 డాలర్లు ధర ఉండవచ్చునని గోల్‌డ్‌మన్ సాచ్స్ చెబుతోంది. ఇదే జరిగితే దేశీయంగా తులం బంగారం ధర రూ.1.25 లక్షలకు చేరడం ఖాయమని అంచనా వేసింది. యూబీఎస్ కూడా బంగారం ధరలపై అంచనాలను వెల్లడించింది. ఈ ఏడాదిలో బంగారం ధరలు ఔన్సుకు 3,500 డాలర్లకు పెరుగుతాయని అంచనా వేసింది. పెరుగుతున్న సుంకాల అనిశ్చితి, బలహీనమైన ఆర్థిక వృద్ధి, ద్రవ్యోల్బణం, భౌగోళికరాజకీయ నష్టాలు కారణాలుగా తెలిపింది. మార్కెట్లో విస్తృత స్థాయిలో బంగారానికి భారీ డిమాండ్ ఉన్నప్పటికీ ధరల పెరుగుదలకు ఇంకా అవకాశం ఉందని యూబీఎస్ తెలిపింది.

ట్రేడ్ వార్ మరింత ఉధృతమైతే.. బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు మాత్రం అంచనా వేస్తున్నారు. గోల్‌డ్‌మన్ సాచ్స్ సైతం బంగారం ధరలు పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని చెబుతోంది. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడంతో భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు భారీగా పతనమయ్యాయి.

మదుపరులు సైతం పెట్టుబడుల కోసం పసిడి వైపు మొగ్గుచూపుతున్నారు. దాంతో బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు అమాంతం పెరిగిపోయాయి. టారిఫ్‌ల నుంచి చైనా మినహా అన్ని దేశాలకు 90 రోజులపాటు రిలీఫ్ అందించడంతో ఈక్విటీ మార్కెట్లు సైతం నెమ్మదిగా తేరుకుంటున్నాయి. పసిడి ధరలపై 2025లో గోల్‌డ్‌మన్ సాచ్స్ అంచనాలను మూడు సార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3,300 డాలర్లుగా అంచనా వేయగా ఆపై 3,700 డాలర్లు, ఇప్పుడు 4,500 డాలర్లు అంటూ అంచనా వేసింది.

## మోడీ షెడ్యూల్ ఇదే..

పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా నియమించగా.. ఎస్పీజీ బృందం భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తోంది. అమరావతి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించి నోడల్ అధికారిగా వీరపాండ్యన్ ఉన్నారు..

ఈ మేరకు సీఎస్ విజయానంద్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు, ప్రముఖులు సభా ప్రాంగణానికి చేరుకునేలా 9 రోడ్లను గుర్తించారు. ఆయా రోడ్లపై ఎక్కడా వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంతకీ ఎవరీ కశ్యప్ రాంపాల్.. ప్రధాని మోదీ షూ ఎందుకు తొడిగారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో నిర్మాణాలను ప్రారంభించాలని నిర్ణయించింది.. ఈ మేరకు ఇప్పటికే కొన్ని టెండర్లను కూడా ఖరారు చేశారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి పనుల్ని ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తే బావుటుందని ఆలోచించారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబు అమరావతి పనులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవ్వాలని ప్రధానిని కోరారు.. మోదీ సానుకూలంగా స్పందించడంతో షెడ్యూల్ ఖరారైంది.

## మందు బాబులకు షాక్

అధికారులతో సమీక్షించిన తర్వాత మరింత లోతైన అధ్యయనం చేసి ధరలు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు రాబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన సంగతి తెలిసిందే. బీర్ల ధరలను 15 శాతం వరకు పెంచుకునేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. ఉత్పత్తిదారుల విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలను అధ్యయనం చేసిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

# ప్రభువైన ఏసుక్రీస్తు అందించిన గొప్ప సందేశమే గుడ్ ఫ్రైడే..

- సర్వ మానవాళి పాప నిమిత్తం తండ్రి అయిన దేవుడు తన కుమారుడిని ఈ లోకానికి పంపి మానవాళి పాప విముక్తి కోసం సిలువలో వేలాడబడిన రోజు గుడ్ ఫ్రైడే...
- ఏసుక్రీస్తు శ్రమలు పొందిన తర్వాత సిలువలో వేయబడి రక్తం కారుస్తు ఏడు మాటలు పలికి సిలువలో ప్రాణాన్ని విడిచిన రోజు.
- గుడ్ ఫ్రైడే ని ఎందుకు పిలుస్తున్నారని అనేకమందికి సందేహం రావచ్చు... నిజమే సర్వ మానవాళి పాప నిమిత్తము ఆయన సిలువలో అనేక శ్రమలు పొంది ఏడు మాటలు మాట్లాడిన తర్వాత ఆయన తుంది శ్వాసను విడిచాడు. మనకు పాప విమోచన కలిగింది. గనుక మంచి జరిగిన రోజు అని ఆ రోజును గుడ్ ఫ్రైడే గా నిర్ణయించారు క్రైస్తవ పెద్దలు. ఇది చరిత్ర..



జయభేరి, హైదరాబాద్ :

ఏసుక్రీస్తు తన తండ్రి ఇచ్చిన పనిని నెరవేర్చే పనిలో ఈ లోకంలో ఉన్న స్వార్థం ఈర్ష ద్వేషం ఇలాంటి ఎన్నో దుర్గుణాలను త్యజించాలని తన సువార్తల ద్వారా తన శిష్యుల ద్వారా ఈ లోకానికి సువార్తను బోధించిన తర్వాత ఇక్కడ అప్పటికే ఉన్న మతాధిపతులు పీఠాధిపతులు యేసు దేవుడని చెప్పుకుంటున్నాడు అన్ని రోగాలను ఆయన బాగు చేస్తున్నాడు ఎవరియన అంటూ అతన్ని పట్టుకొని అప్పగించిన వారికి వరహాలు అందిస్తానని ప్రకటింపు వేశారు పీఠాధిపతులు. తన శిష్యులలో ఒకడు ఏసుక్రీస్తును సైనికులకు పట్టించిన తర్వాత ఆ రోజుల్లో దేవుడని చెప్పుకొని పాపులను రోగస్తులను వారి పాప విముక్తి నుండి విముక్తుల్ని చేస్తున్న కారణానికి పీఠాధిపతులు మతాధిపతులు కోపోద్రికులై యేసుని బంధించి ఫిలాతు వద్దకు తీసుకొని వెళ్తారు.. అప్పుడు ఫీలాతు అవుతుంది ఇతనిలో నాకు ఏలాంటి పొరపాటు తప్పు కనిపించట్లేదు మీరేం చేయమంటే అది చేస్తాను అని చెప్పిన తర్వాత సిలువ వేయండి అని ప్రజలు చెప్పిన మాటలను శిరసా వహిస్తాడు.

వెంటనే సైనికులు ఏసుక్రీస్తును సిలువపై వేసి కొరడాలతో కొట్టుకుంటూ కొండపైకి తీసుకువెళ్లి అక్కడ సిలువ వేయడం జరుగుతుంది. ఆ సిలువలో యేసు పలికిన ఒక్కొక్క మాట సర్వ మానవాళి పాప విముక్తి కోసం ఆయన తన తండ్రితో మొరపెట్టుకున్న సందర్భం అది... పరిశుద్ధాత్ముడు ఏసుక్రీస్తు మానవుడిగా జన్మించి మానవాళి పాప భారాన్ని తన సిలువలు మోసి రక్తాన్ని కార్చి ఈ లోకం పాపంలో పడిపోకుండా ఆయన మరణించి పాపము నుండి విముక్తిని చేశారు. అందుకే ప్రపంచం మొత్తంగా ఈ రోజున గుడ్ ఫ్రైడే యేసు క్రీస్తు పలికిన ఏడు మాటలును ధ్యానించుకుంటూ ఆయనను స్మరించుకుంటూ ప్రార్థనలో గడుపుతారు.. ప్రపంచ శాంతికి సర్వమానవాళి పాప విముక్తికి ఏసే మార్గమని ఈరోజు నిరూపించబడిందిగా. గుడ్ ఫ్రైడే రోజున ఏసుక్రీస్తు అందిస్తున్న సందేశం ఎవడు మిమ్మల్ని బాధ పెట్టిన ఎవడు మిమ్మల్ని అసహ్యించుకున్న పొరుగు వారిని ప్రేమించుకుంటూ వారి కొరకు ప్రార్థించండి... నా నామమున చంపబడిన నా నామమున శ్రమలు పొందిన మీరు నా పరలోకంలో నా కుడి వైపున కూర్చుని ఉంటారు అని ప్రపంచానికి ఏసుక్రీస్తు అందించిన గొప్ప సందేశం....

గుడ్ ఫ్రైడే దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు...



కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత

# భూ భారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే

- భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 17:**




గురువారం పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం కొనాయిమాకుల రైతు వేదిక వద్ద జరిగిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అధికారులు, ప్రజాప్రతినిధులు తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు భూభారతి చట్టా అవగాహన కార్యక్రమ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటలతో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే అధికారులు స్థానిక ప్రజలకు భూభారతి చట్టంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల సమస్యలు తెలుసుకుని వాడి సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని అన్నారు. ఏప్రిల్ 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నూతనంగా తెచ్చిన భూ భారతి చట్టం, భూ భారతి పోర్టల్‌ను ముఖ్యమంత్రి శిల్ప కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ ప్రజలకు అంకితం చేసారని అన్నారు. ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ భూభారతి పోర్టల్ లో ఉండబోతున్నాయి అన్నారు. జూన్ రెండవ తేదీ నుండి లేదా జులై నాటికి సంపూర్ణమైన భూ సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని తెలంగాణలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నం అని పైలట్ ప్రాజెక్టుగా తొలి విడతా భూ భారతిని నాలుగు మండలాల్లో చేపట్టామన్నారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి పరకాల నియోజకవర్గం ప్రజల తరపున ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ సంపూర్ణమైన సమస్యల పరిష్కారానికి సవరణలు సూచనలు అమలు చేస్తామని తీర్మానం చేశారు. చట్టాన్ని అమలు చేసే ముందు నిబంధనలు తెలుపకుండా గత ప్రభుత్వ పాలకులు చట్టాలను అమలు చేశారన్నారు. దీనివల్ల చాలా కుటుంబాలు ఇబ్బందులకు గురైనాయి అని, పాత పహానిలు కాస్తూ కాలం తీసివేసి పట్టాదారుడు రైతుల మధ్య గొడవలు కేసులకు దారి తీసింది అన్నారు.



## సోషల్ మీడియా కన్వీనర్ గా ఏలె మహేష్ నేత

- పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్
- నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం

**జయభేరి, ఎల్బీనగర్ :**

నూతనంగా ఎన్నిక అయిన పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ వారి కమిటీలో సోషల్ మీడియా కన్వీనర్ గా ఏలె మహేష్ నేత ఎన్నికయ్యారు. ఎల్బీనగర్ మన్సురాబాద్ లోని స్పందన పాలాది పాపయ్య పరమేశ్వర్ వృద్ధాశ్రమంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిధిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి సమక్షంలో అధ్యక్షుడు పున్న గణేష్ నేత ప్రమాణ స్వీకారం చేయించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా కన్వీనర్ గా ఎంపిక చేసిన కమిటీకి, నాకు ఎల్లవేళలా సహకారం అందిస్తున్న తెలంగాణ ప్రాంత, ఎల్బీనగర్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు గుర్రం శ్రవణ్ కుమార్ నేత కు ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలి సంఘ సంఘటితం కోసం , పద్మశాలి విద్యార్థి, యువజన సమస్యల పరిష్కార మార్గాల కోసం ప్రభుత్వానికి , సామాజిక వర్గానికి వారధిగా ఉండి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా సంఘ మార్గ దర్శకులు సీత ఆంజనేయులు, గజం అంజయ్య, కర్నాటి ధనంజయ, బొమ్మ రఘు రామ్ నేత, మనోహర్, కర్నాటి వెంకటేశం, పున్న శ్రీశైలం, రాపోలు సత్యనారాయణ, రామ్ చందర్, రవి, కమిటీ సభ్యులు , వివిధ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు హాజరయ్యారు.



## వడ్డెర్ల డిమాండ్లను తక్షణం అమలు చేయాలి

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర్ల డిమాండ్లను తక్షణం అమలు చేయాలి 18.4.25 శుక్రవారం వడ్డెర కులాన్ని బిసి లో నుండి తీసివేసి ఎస్టీ జాబితాలో చేర్చాలని గత 35 సంవత్సరాల నుండి వడ్డెర కులాస్థలం ఎన్నో సభలో సమావేశాలు బహిరంగ సభలో గతంలో ఉన్న ముఖ్యమంత్రి లకు మంత్రులకు ఎమ్మెల్యేలకు వివిధ హోదాలో ఉన్న జిల్లా కమిటీలు రాష్ట్ర కమిటీలు వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని ఎన్నో వినతిపత్రాలు సభలు సమావేశాలు చేశాము మమ్మల్ని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదు వడ్డెర కులం పెద్ద పెద్ద బండ రాళ్లు కంకర రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం మా యొక్క పిల్లలను మంచి చదువులు చదివించలేక వారు కూడా తల్లి దండ్రుల వెంట గుట్ట వెంట చెట్ల వెంట తిరుగుతూ బ్రతుకుతున్నాము. మమ్ములను ఎస్టీ జాబితాలో చేరిస్తే మా జీవితాలు కొద్దిగా గొప్ప బాగుపడతాయని మా పిల్లలను ఉన్నతమైన చదివించుకుంటామని ప్రభుత్వాలకు ఎన్నిసార్లు ఎన్ని చెప్పినా పట్టించుకునే నాధుడు కరువయ్యాడు వడ్డెర కులం అంటేనే చిన్న చూపు చూస్తున్నారు మాకు ఏ ప్రభుత్వం కూడా న్యాయం చేయలేదు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 15 నెలల జరిగినా అసెంబ్లీ ఎన్నికలలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి బహిరంగ సభలలో కాంగ్రెస్ అధికారాల్లోకి వస్తే ఖచ్చితంగా ప్రజల కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారు 15 నెలల దాటిన రెండు మూడు సార్లు అసెంబ్లీ జరిగిన అసెంబ్లీలో కూడా వడ్డెర కులం గురించి ఒక్కరు కూడా మాట్లాడలేదు అంటే వడ్డెరల అంత చిన్నచూపు అయిపోయింది కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి మీరు ఇచ్చిన హామీని ఈసారి అసెంబ్లీ సమావేశాలు జరిగినప్పుడు వడ్డెర ఎస్టిలో చేర్చాలని తీర్మానం చేసి పార్లమెంటుకు బిల్లును పంపుతారని తెలంగాణ రాష్ట్ర వడ్డెర కులం మీ మీద పూజ నమ్మకంతో విశ్వాసంతో ఉన్నాము మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎస్టీలో తప్పకుండా చేరిస్తానని పూర్తి నమ్మకంతో తెలంగాణలో ఉన్న 30 లక్షల వడ్డెర కులాస్తులంతా కాంగ్రెస్ పార్టీకి జై కొల్చారం మా యొక్క బాధాసాధకాలు మా యొక్క పిల్లల పరిస్థితులు ఆలోచించి చేరుస్తారని పూర్తి నమ్మకం విశ్వాసంతో ఉన్నాము.

# చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి

- కార్పొరేటర్ బన్నాల

**జయభేరి, ఉప్పల్ :**



చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో కలిసి చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. డివిజన్లోని చిల్కానగర్ యాదగిరి రేషన్ షాప్ వీధిలో స్ట్రాం వాటర్ డ్రైన్స్, సిసి రోడ్లు, చిల్కానగర్ మరల మైసమ్మ ఆలయం, మర్రిచెట్టు, బొడ్రాయి ప్రాంతంలో స్ట్రాం వాటర్ డ్రైన్, సిసి రోడ్లు, సాయిరాం నగర్ కాలనీలో శ్రీనగర్ కాలనీ, ధర్మపురి కాలనీ, రాఘవేందర్ నగర్ కాలనీలో స్ట్రాం వాటర్ డ్రైన్, సిసి రోడ్లు, బీరప్ప గడ్డ లక్ష్మీ నరసింహ టెంపుల్ ఆలయం ఎదురుగా, లైబ్రరీ ఎదురుగా, రామాలయం వీధిలో పలు స్ట్రాం వాటర్ డ్రైన్, సిసి రోడ్లు వెంటనే నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయం వెనకాల మున్సిపల్ మైదానంలో విషాతాత్ ఎన్క్లేవ్, హైకోర్టు కాలనీ, అజ్మత్ నగర్, ఆదర్శనగర్ గ్రౌండ్లో, చిల్కానగర్ గుట్ట పైన, బీరప్ప గడ్డ ప్రాంతంలో ఓపెన్ జిమ్ లు ఏర్పాటుకు నిధులు కేటాయించాల్సిందిగా కోరడం జరిగింది. జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ పైన వివరించిన అభివృద్ధి పనులకు వీలైనంత త్వరలో నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## మతసామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు రాగిడి లక్ష్మారెడ్డి



**జయభేరి, నిజాంపేట్ :**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లిలోని జీతేపీర్ దర్గాలో నిర్వహించిన ఉర్స్ ఉత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుకు రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై చాదర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు అని, ఇక్కడ జరిగే ఉర్స్ వేడుకల్లో కుల మతాలకతీతంగా అందరూ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, బాలాజీ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యులు మరియు మస్జిద్ కమిటీ ప్రధాన కార్యదర్శి సలీమ్, చంద్రగిరి సతీష్, నాయకులు ప్రవీణ్ గౌడ్, సలీం ఖాన్, మస్జీద్ కమిటీ అధ్యక్షులు మీర్ ఫరూక్ అలీ, ఉపాధ్యక్షులు సయ్యద్ అక్బర్, మహమ్మద్ ఖాజా పాషా, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఊరు వాడా కదులుదాం.. వరంగల్లుకు పోదాం..

- చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన బిఆర్ఎస్ హసన్ పర్తి మండల శాఖ
- గులాబీ జెండాను గుండెలకు హత్తుకుందాం

**జయభేరి, హసన్ పర్తి, ఏప్రిల్ 17:**



బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరుగబోయే సభ లక్షలాది మందితో నిర్వహించే రజతోత్సవ సభ "చలో వరంగల్" పోస్టర్ ను హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

రజతోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కేసీఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్ష అని నాయకులున్నారు.

ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజనీకుమార్ 66వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, 1వ డివిజన్ అధ్యక్షులు నరెడ్ల శ్రీధర్, జిల్లా నాయకులు పోలపల్లి రామ్ మూర్తి, హసన్ పర్తి మండల మాజీ ఎంపిపి కొండపాక రఘు, సత్యపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గిన్నారపు రవీందర్, 66వ డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, చాతల్ల వేణుగోపాల్, బిఆర్ఎస్వి నాయకులు జట్టి రాజేందర్, గొర్రె రమేష్, నేనునూరి నాగరాజు, ఆరే పల్లి శ్రావణ్, పుల్ల నరేష్, వేల్పుల సాయి కుమార్ యాదవ్ తదితరులున్నారు.

## ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కు అభినందనలు



**జయభేరి, ఉప్పల్ :**

గిరిజన విశ్వవిద్యాలయం తొలి వీసీ ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ని సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. సమ్మక్కసారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి వైస్‌ఛాన్సలర్‌గా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ ని హబ్సిగూడలో సన్మానించారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యుడిగా, ఆరోరా ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ అకాడమీలో వైస్‌ఛాన్సలర్‌గా ఆయన ప్రస్తుతం కొనసాగుతున్నారు. శాతవాహన, పాలమూరు విశ్వవిద్యాలయాల్లో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గాను బాధ్యతలు నిర్వర్తించారు అని నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (న్యాక్)కు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడిగాను పనిచేశారు. వీసీగా నియమితులైన ప్రొఫెసర్ వై.ఎల్. శ్రీనివాస్ కు అభినందనలు తెలిపారు. ఆయన అనుభవం గిరిజన విశ్వవిద్యాలయం పురోభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్, బీజేపీ నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## 50కేజీ ల బియ్యం సహాయం



**జయభేరి, పి. ఏ.పల్లి :**

పి. ఏ.పల్లి మండలం అజ్మాపూర్ గ్రామపంచాయితీ కి చెందిన మస్క నర్సింహ పది రోజుల క్రితం మరణించడం జరిగింది ఒక్క ఫోన్ కాల్ ద్వారా స్పందించి వెంటనే 50 కేజీల ల బియ్యం ఇచ్చి ఆ కుటుంబంకు సహాయపడ్డాడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి గ్రామస్తులు రాజశేఖర్ రెడ్డి ఎవ్వరికి ఏ ఆపద ఉండి అడిగిన వెంటనే స్పందించి తన వంతు సహాయం చేసే దాంట్లో ముందు ఉంటాడని గ్రామస్తులు తెలియజేసినారు. రాజశేఖర్ రెడ్డి చేసిన సహాయానికి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# 21, 22 భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

**జయభేరి, దేవరకొండ :**




భవనిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21 22 రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో జయప్రదం చేయండి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ భవన్లో రాష్ట్ర మహాసభల పోస్టర్ విష్కరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్ల దేవేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని భవన నిర్మాణ కార్మికుల బోర్డులో దళారుల బెడదను అరికట్టాలని బోగస్ కార్డులు ఏరి వెయ్యాలని తంబు సిస్టం తీసేసి మాన్యువల్ విధానాన్ని అమలు చేయాలని భవనిర్మాణ సంక్షేమ బోర్డులో టెస్టుల పేరుతో వివిధ రకాల పేర్లతో ఉన్న డబ్బులను కాజేసి కార్మికులకు వచ్చే బెనిఫిట్స్ సకాలంలో అందడం లేదని వీటిపై సమగ్ర విచారణ జరపాలని బాదులైన అధికారులపై చర్యలు తీసుకొని సంక్షేమ బోర్డులు డబ్బులను కాపాడాలని అదేవిధంగా తంబు పడినటువంటి కార్మికులకు ఐరిష్ కంటి ద్వారా తీసుకురావాలని నిర్మాణంగా కార్మికులకు ఇచ్చే బెనిఫిట్స్ మరింత పెంచాలని మంజూరు చేయాలని శంషాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలలో భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి యొక్క ఇబ్బందులు అన్నిటి పైన చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు ఏఐటిసి డివిజన్ కోశాధికారి వెంకటరాములు భవన కార్మిక సంఘం మండల కార్యదర్శి అలముని మల్లయ్య అధ్యక్షులు సైదులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర లక్ష్మీనారాయణ నల్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 17:**

: భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని, జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు కాబోతుందని పొంగులేటి స్పష్టం చేశారు.ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భూభారతిని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పరోక్షంగా అభినందిస్తున్నారని అన్నారు. నారాయణ పేట ఖాజీపూర్ లో రెవెన్యూ సదస్సులో పొంగులేటి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2020 లో తెచ్చిన చట్టంతో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతి చట్టంతో రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు.



## స్థానిక కాలనీ వాసులతో ముఖాముఖి

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్లో మాజీ మేయర్ అమర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండి శ్రీనివాస్ తో కలిసి స్థానిక కాలనీ వాసులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, పనుల నాణ్యతను, అడిగి తెలుసుకున్నారు. స్థానిక కాలనీ వాసుల అభిప్రాయాలను సేకరించి, వారి సమస్యలను విన్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండి శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేసిన పంచాయతీ సిబ్బంది

- పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని వినతి



**జయభేరి, ఏప్రిల్ 18:**

తమకు 5 నెలలుగా వేతనాలు రావడం లేదని ఆరోపిస్తూ మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న తమకు 5 నెలలుగా వేతనాలు అందడం లేదని ఇప్పటికే ఎన్నో మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన కూడా ఫలితం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న వేతనాలు అందించి తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## శామీర్ పేటలో పర్యటించిన అదనపు కలెక్టర్

- అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలల సందర్శన
- శిథిలావస్థలో ఉన్న పాఠశాలలను గుర్తించాలని అధికారులకు ఆదేశం



**జయభేరి, ఏప్రిల్ 17:**

అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్త సూచించారు. శామీర్ పేటలో పర్యటించిన ఆమె అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. కాగా శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ, ప్రాథమిక పాఠశాలలను గుర్తించి తక్షణమే మరమ్మత్తు పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక చిన్నారులకు, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిని ఉపేక్షించమని వారు హెచ్చరించారు. పాఠశాలల బలోపేతం దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్, మున్సిపల్ డిప్యూటి ఈ ఈ సునీత, ఐసిడిఎస్ సూపర్ వైజర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వర్షంతో నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 17:**

గురువారం పరకాల నియోజకవర్గం లోని నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో ఇటీవలే అకాల వర్షాలతో దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. పంట నష్టానికి గల కారణాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంట నష్టంను అంచనా వేయాలని ఆదేశించారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఆరుగాలం కష్టించి రైతు సాగు చేసి, పండించిన పంట చేతికి వచ్చే దశలో అకాల వర్షం వడగండ్ల వాన వలన రైతులు నష్టపోయి బాధపడుతున్నారని, నష్టపోయిన ప్రతి గింజకు నష్టపరిహారం అందించేలా కృషి చేస్తానని అన్నారు.

# గ్రామానికి అధికారుల బృందం సందర్శన

**జయభేరి, దేవరకొండ :**



తెలంగాణ రాష్ట్ర Industries & Commerce ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, IAS ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, IAS మార్గదర్శనంలో బంజార ఆభరణాలు, బంజార కుటుపని కోసం (భౌగోళిక సూచిక) గుర్తింపు పొందుటకు బంజారా కళాకారులతో సమావేశం కోసం దేవరకొండ, కొండ భీమనపల్లి పర్యటన చేసిన ప్రభుత్వ అధికారులు. తెలంగాణ రాష్ట్రంలోని బంజారా గిరిజన సంఘం సంప్రదాయ కళలను సంరక్షించేందుకు, ప్రోత్సహించేందుకు చేపట్టిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, నల్గొండ జిల్లాలోని దేవరకొండ, కొండ భీమనపల్లి గ్రామాలకు అధికారుల బృందం సందర్శన చేసింది. ఈ సందర్శనలో బంజారా గిరిజనుల చేతితో రూపొందించబడే జిఐ గుర్తింపు పొందిన రెండు ప్రాముఖ్యమైన సంప్రదాయ కళలు బంజారా గిరిజన ఆభరణాలు మరియు బంజారా కుట్టుపని (నీడిల్ క్రాఫ్ట్) పై లోతైన అవగాహన పొందేందుకు నైజంగా హస్తకళాకారులతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. వెండి, పిత్తల, తామ్రం, కొన్నిసార్లు సిప్పలు వంటివి ఉపయోగించి తయారయ్యే బంజారా ఆభరణాలు, నాణేలు, ముత్యాలు, అద్దాలు వంటి అలంకారాలతో రూపొందించబడతాయి. ఇవి కేవలం అలంకార వస్తువులు మాత్రమే కాకుండా, సామాజిక స్థితిని మరియు సంస్కృతిని ప్రతిబింబించే చిహ్నాలుగా ఉన్నాయి. అలాగే, ప్రధానంగా బంజారా గిరిజన మహిళలచే తయారయ్యే బంజారా సూదీ పని రంగురంగుల దారాలు, అద్దాలు, నాణేలు, ముత్యాలతో ఘనమైన పట్టు మలచే కళారూపం.



ఇది వేషభూషలు, సంచులు, ఇంటి అలంకరణ వస్తువుల రూపంలో విస్తరించి ఉంది. ఈ రెండు కళారూపాలు గిరిజనుల జీవన విధానాన్ని ప్రతిబింబిస్తూ, ఆధునిక ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ప్రాచుర్యం పొందుతున్నాయి. జియోగ్రాఫికల్ ఇండికేషన్ (GI) గుర్తింపు ద్వారా ఈ కళలకు న్యాయ పరిరక్షణ లభించడమే కాకుండా, హస్తకళాకారులకు న్యాయమైన మార్కెట్ ప్రాప్తి, ఆదాయ వనరులు, వారసత్వ సంరక్షణకు మార్గం సుగమమవుతోంది. ఈ బృందంలో వి. కోటేశ్వరరావు (సంయుక్త సంచాలకులు/జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, నల్గొండ), జి. సతీష్ (సహాయ సంచాలకులు, జిల్లా పరిశ్రమల కేంద్రం), మందడి శ్రీహా రెడ్డి (GI డైరెక్టర్, పరిశ్రమలు మరియు వాణిజ్య విభాగం, తెలంగాణ ప్రభుత్వం), ఎం. శ్రీవత్స (లీగల్ కౌన్సెల్, రిజాల్యూట్ గ్రూప్), వి. కీర్తి (IPR అసోసియేట్, Resolute4IP) లు పాల్గొన్నారు. ఈ సందర్శనలో ఇలా త్రిపాఠి, ఐఏఎస్ కి, జిల్లా సాంస్కృతిక వారసత్వాలను ప్రోత్సహించడంలో సంప్రదాయ కమ్యూనిటీలకు సహాయకరమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఆమె నిరంతర సమర్పణకు అధికారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ పర్యటన ద్వారా సంప్రదాయ కళల ప్రాముఖ్యతను గుర్తించి, వాటిని ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మరింత బలపడాలని స్పష్టమైంది. భారత ప్రభుత్వం, DPIIT, న్యూఢిల్లీ, అనుమతి కోసం ఈ ప్రతిపాదనను పంపించి, సమర్థించి, బంజారా కళాకారుల కమ్యూనిటీ కళకు మెరుగైన ధరను పొందేందుకు భౌగోళిక సూచిక (GI) పొందడం వల్ల ఉత్పత్తికి గౌరవం మరియు గుర్తింపు లభిస్తుంది, మార్కెట్ లో విలువ పెరుగుతుంది మరియు ఆర్థిక లాభాలు వస్తాయి, నకిలీ ఉత్పత్తుల నుండి రక్షణ కలుగుతుంది, గ్రామీణాభివృద్ధికి తోడ్పడుతుంది, సాంప్రదాయ పరిజ్ఞానం మరియు కళల సంరక్షణకు దోహదపడుతుంది, అలాగే ఉత్పత్తుల ఎగుమతి అవకాశాలు పెరిగి, స్థానిక కళాకారులకు ఆదాయ అవకాశాలు కలుగుతాయి అని ప్రభుత్వ అధికారులు తెలిపారు.

## పేద ప్రజల సంక్షేమమే
# మా ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు
- దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం మన ప్రజా ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్టంలో పేద ప్రజల కోసం అందరికి సన్నబియ్యం పథకం.
- కష్టాల్లో ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండలంలోని కొండభీమన పల్లి రైతు వేదికలో రెవెన్యూ అధికారులు నిర్వహించిన భూ భారతి చట్టం పైన రైతు అవగాహన సదస్సు కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ధరణి వల్ల ఇబ్బందులు పడిన రాష్ట్ర రైతాంగానికి ఊరట కల్పించేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ నూతన చట్టం ద్వారా రైతుల భూ సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని అన్నారు. సన్న బువ్వతో పేదోడి కడుపు నింపాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే. అంతేకాకుండా సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి రైతులకు ప్రోత్సాహం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. వేల కోట్ల రూపాయల సబ్సిడీ భరిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న బియ్యం దుర్వినియోగం అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించిందని చెప్పారు. దొడ్డు బియ్యాన్ని తినేందుకు ఇష్టపడని పేద, మధ్యతరగతి వర్గాలు పెద్ద సంఖ్యలో రేషన్ దుకాణాల నుంచి తీసుకున్న బియ్యాన్ని ఆ సమీపంలోనే దళారులకు విక్రయించడం, లేదంటే డీలర్ల నుంచి అసలు బియ్యం తీసుకోకుండా అతను ఇచ్చిన మొత్తం తీసుకుని వెళ్లడం జరిగేదని వెల్లడించారు.

ఈ నేపథ్యంలోనే దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన ఏడాది కాలంలోనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ కింద పేద ప్రజలకు కార్పోరేట్ వైద్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్, రెండు పంటలకు ఏడాదికి రూ. 12,000 రైతు భరోసా రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, తదితర ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ASP మౌనిక , రెవెన్యూ శాఖ జేసీ శ్రీనివాస్, RDO రమణా రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ శిరాజ్ ఖాన్, PACS చైర్మన్ డాక్టర్ వేణుదర్ రెడ్డి, అగ్రికల్చర్ AD శ్రీలక్ష్మి, అగ్రికల్చర్ AO, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపిడిఓ డానియల్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ నారాయణ, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కోఆప్షన్ సభ్యులు, యువ నాయకులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, NSUI నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి




- ట్రాఫిక్ రూల్స్ పై కళాశాల విద్యార్థుల ప్రదర్శన.. ట్రాఫిక్ ఎస్సై లాల్ రెడ్డి

**జయభేరి, ఏప్రిల్ 17:**

రహదారి భద్రత వారోత్సవాలో భాగంగా మేడ్చల్ జిల్లా మజీద్ పూర్ గ్రామంలో గురువారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహన దారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మేడ్చల్ ట్రాఫిక్ ఎస్సై లాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అదే విధంగా ప్రతి ఒక్క వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు పొంది ఉండాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహననాలు నడపరాదని, మద్యం సేవించి వాహనం నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామన్నారు. ఇక కారు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. అయితే శామీర్ పేట నుండి మజీద్ పూర్ గ్రామంలోకి రావాలంటే సర్వీస్ రోడ్డు లేక అవస్థలు గురవుతున్నామని ట్రాఫిక్ పోలీసులు వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు కోరారు. రాజీవ్ రహదారిపై ఉన్న బావర్చి హోటల్ ముందు వాహనదారులు అక్రమ పార్కింగ్ వలన తీవ్ర అవస్థలకు గురవుతున్నామని అన్నారు. అయితే ఈ విషయమై పంచాయితీ కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ ఇప్పటికే మూడు సార్లు నోటీసులు ఇచ్చిన కూడా హోటల్ యాజమాన్యం చర్యలు తీసుకోడం లేదని చివరి సారి నోటిస్ ఇచ్చి పోలీస్ అధికారులకు పిర్యాదు చేస్తామన్నారు. గతంలో ఇదే విషయంపై మేడ్చల్ ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి సందర్శించి హోటల్ యాజమాన్యానికి పలు సూచనలు కూడా చేశారన్నారు. అంతకుముందు విశ్వవిశ్వాని కళాశాల విద్యార్థులు గ్రామంలో హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రామస్తులు, వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీఓ వినూత్న, మాజీ సర్పంచ్ ఎల్ల మల్లేష్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్, ఏ. భాస్కర్ గౌడ్, మహిళా సంఘాల నాయకురాలు వనజారెడ్డి, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**జయభేరి, ఏప్రిల్ 17:**

పొట్టకూటి కోసం నగరానికి వచ్చిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామంలో చోటు చేసుకుంది. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన కుషా పహారియా (38) బ్రతుకు దెరువు నిమిత్తం అలియాబాద్ సమీపంలోని svcevc అనే ఇటుక బట్టిలో రోజువారి కూలీగా పని చేస్తున్నాడు. అయితే బుధవారం రాత్రి భోజనం చేసిన అనంతరం 12 గంటల సమయంలో ఇటుక బట్టిలు కాల్చుడానికి సిద్ధంగా ఉన్న ఓ ఇటుక బట్టి పై పడుకున్నారు. అయితే ఉదయం విధుల్లోకి రావలసి ఉండగా రాకపోవడంతో తోటి కూలి అయిన గోవర్ధన్ ఫోన్ చేయగా ఎంత సేపటికి ఫోన్ ఎత్తలేదు. అనుమానం వచ్చిన ఆయన ఇటుక బట్టీ వద్దకు వెళ్ళి చూడగా స్పృహ లేకుండా పడి ఉన్న అతన్ని చూసి 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది అక్కడకు చేరుకొని పరీక్షించగా అతను చనిపోయినట్లు ధృవీకరించారు. అయితే వడదెబ్బ తగలడం లేదా గుండెపోటు కారణంగా వ్యక్తి చనిపోయి ఉండవచ్చునని వారు భావించారు. ఇటుక బట్టీ యజమాని ఫిర్యాదు మేరకు శామీర్ పేట ఎస్ ఐ పరశురామ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దుర్గమాంబ అమ్మవారిని దర్శించుకొన్న వైకాపా నాయుకులు

- ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్




**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట గ్రామంలో దుర్గమాంబ పండుగ మహోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ మాట్లాడుతూ పండుగ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని కోరుకున్నాను అని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వైకాపా మండల ముఖ్య నాయుకులు పైల శ్రీనివాసరావు, చుక్క రాము నాయుడు, వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు, నాయకులు మాజీ ఎంపీటీసీ కావలి రాజు, కావలి వాసు, జమ్ముల అశోక్ , పల్లా గోవింద్, కోన రామ నాయుడు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం తరలించాలంటూ ప్రజల చేస్తున్న పోరాటం

- తాడి, పెదముసిడివాడ గ్రామాల సమస్యలపై జిల్లా కలెక్టర్ తో సమావేశమయ్యిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల
- సమావేశంలో పాల్గొన్న తాడి, పెద ముసిడివాడ గ్రామల ప్రజలు

**జయభేరి, పరవాడ:**



పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో ప్రధాన సమస్యలైనా తాడి తరలింపు, పెదముసిడివాడ ల్యాండ్ పుల్లింగ్ భూ సమస్యపై గురువారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెదముసిడివాడ ల్యాండ్ పుల్లింగ్ భూ బాధితులు, తాడి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ.. 20 ఏళ్లుగా తమ గ్రామం తరలించాలంటూ తాడి ప్రజల చేస్తున్న పోరాటం తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎయిర్ పోర్ట్ లో నిర్వహించిన సమావేశంలో తాడి తరలింపు పై నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తాను కూడా 2024 ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాడి గ్రామాన్ని తరలిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పటికే అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడనని తెలిపారు. అయితే అనుకున్న సమయంలో తాడి తరలింపు జరగకపోయినా ఇప్పటికైనా గ్రామ తరలింపు విషయంలో వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ గతంలో గ్రామ తరలింపు పై జరిగిన సర్వేలో తేల్చిన లబ్ధిదారుల జాబితాను ఇప్పటి పరిస్థితిలకు అనుగుణంగా మార్చాలని, అదేవిధంగా ఈ 20 ఏళ్లలో లబ్ధిదారులు కూడా పెరిగారని, తాడి తరలింపుకు కేటాయించిన స్థలానికి సంబంధించి కూడా నివేదిక తయారు చేయాలని, కాబట్టి దీనిపై మరల మరొక్కసారి సర్వే చేసి అతి తొందరలో గ్రామ తరలింపు జరిగే విధంగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా పెద్దముసిడివాడ ల్యాండ్ పుల్లింగ్ రైతులతో జరిపిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి తొందరలో పెద్దముసిడివాడ ల్యాండ్ పుల్లింగ్ లబ్ధిదారుల సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి హెచ్ డి సి అనిత, అనకాపల్లి జిల్లా ఆర్డీవో షేక్ అయేషా, పరవాడ మండలం ఎమ్మార్వో అంబేద్కర్, మండల పార్టీ అధ్యక్షులు, బొద్దపు శ్రీనివాస్, తాడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి అప్పారావు, గనిరెడ్డి కనకరాజు, గొల్లవిల్లి అచ్చిబాబు, కోమటి సూరిబాబు, పైల కృష్ణ, కోమటి అచ్చిబాబు, గూటూరు శ్రీను, బంతి కోరు గోవిందరాజు, మాదంశెట్టి సూరిబాబు, గుమ్మాల రాము, దానబోయిన నీలకంఠ రావు, జుత్తక మాధవరావు, అదేవిధంగా పెదముసిడివాడ నాయుకులు బలిరెడ్డి అప్పారావు. కరణంనర్సింగరావు, అర్ని అప్పారావు, బొండ అచ్చిబాబు. రావడా నాయుడు, శివశంకర్. కనకనాగేశ్వరావు రైతులు పాల్గొన్నారు.




## అఘోరీ శ్రీనివాస్ పై కేసు నమోదు చర్యలు

- సనాతన ధర్మం పేరుతో ప్రజలను మోసం చేస్తుందని జోగిని సంధ్య ఆరోపణ

**జయభేరి, ఏప్రిల్ 17:**

సనాతన ధర్మం పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తూ వారి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తోందని, అంతేకాక హిజ్రాలకు చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తోందని జోగిని సంధ్య ఆరోపించారు . ఈ మేరకు అఘోరి అలియాస్ శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ శామీర్ పేట్ పోలీస్ స్టేషన్‌లో జోగిని సంధ్య ఫిర్యాదు చేశారు. సనాతన ధర్మాన్ని కాపాడాలంటే ఇలాంటి వాళ్లను సమాజం నుంచి తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అఘోరికి సహకరిస్తున్న వారిపై కూడా చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు కేసు నమోదు దర్యాప్తు చేసి అఘోరి పై చర్యలు తీసుకుంటామని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ తెలిపారు.

## అడ్మిషన్ కరపత్రం ఆవిష్కరించిన ఎంఈఓ కృష్ణ



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 17 :**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ పల్లెపహాడ్ లో ఎంపీయుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వన్ పాఠశాలలో 2025, 26 నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల కొరకు పాఠశాల యొక్క కరపత్రాన్ని ఆవిష్కరించిన గజ్వేల్ మండల ఎంఈఓ వై.కృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రైవేట్ స్కూల్లో లేని విద్య ప్రభుత్వ పాఠశాలలో అందివ్వడం జరుగుతుందని ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన టీచర్స్ చేత విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యాలు, క్రీడలు, విలువలు, సామాజిక స్పృహ వంటి అనేక విషయలపై అవగాహన కూడా కల్పిస్తారు అని అన్నారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం కూడా అందివ్వడం జరుగుతుంది అని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ గురువారం నుండి ముంపు గ్రామాలలో పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్తూ ప్రభుత్వ పాఠశాలలో ఎల్ కే జీ నుండి 7 తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్‌మీడియంలో విద్యను అందించడం జరుగుతుంది. పాఠశాలలో ఉన్న వసతులు గురించి తల్లిదండ్రులకు వివరించి పిల్లలకు మంచి విద్య మంచి భవిష్యత్ అందించాలంటే ప్రభుత్వ పాఠశాలలకే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేకల దొంగలు అరెస్ట్



**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 17 :**

మేకలను,గొర్రెలు అపహరిస్తున్న ఇద్దరు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్కు చెందిన నీరజ్కుమార్ ఇంచురే(21), మాఖన్ విశాల్సింగ్ (22), రాహుల్, బాబు నలుగురూ గొర్రెలు, మేకలను అపహరించడమే లక్ష్యంగా ముఠాగా ఏర్పడ్డారు. గత నెల 24న దిల్సుఖ్నగర్లో సెల్ఫ్ డ్రైవింగ్ కారును అద్దెకు తీసుకున్నారు. అదే రోజు రాత్రి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం మల్లారెడ్డిపల్లిలో చీర్ల మల్లేశంకు చెందిన మేకల దొడ్డిలో 4 మేకలను అపహరించారు. కారులో వేసుకొని హైదరాబాద్ లోని జియాగూడలో విక్రయించారు. రెండ్రోలకు 26న తొగుట సమీప రాంపూర్ 4 గొర్రెలు అపహరించి విక్రయించారు. బాధితుడు చీర్ల మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం ఉదయం గౌరారం హోటల్ వద్ద అనుమానాస్పదం గా కన్పించిన ముఠాలోని ఇద్దరు సభ్యులు నీరజ్కుమార్ ఇంచురే, మాఖన్ విశాల్ సింగ్ లను అదుపు లోకి తీసుకొని విచారించగా రెండు చోరీలు చేసింది తామే అని ఒప్పుకున్నారు. వెంటనే వారిని అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. మిగితా నిందితుల కోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఎంజెపిలో దరఖాస్తుల స్వీకరణ

**జయభేరి, వర్గల్, ఏప్రిల్ 17 :**

ఎంజెపి మహిళ కళాశాల వర్గంల్ లో 2025 26 విద్యాసంవత్సరానికి గాను కళాశాల విద్యార్థుల అడ్మిషన్ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసినటువంటి విద్యార్థులు బుధవారం నుంచి వచ్చే నెల మే 5వ తేదీ వరకు ఆన్లైన్లో అడ్మిషన్ కోసం అప్లై చేసుకోగలరు. ఇందుకుగాను mjptbcwreis. telangana.got.In.tgrdccet.cgg.gov.in/TGRDCWEB లో అప్లై చేసుకోవాలి. MJP మహిళా డిగ్రీ కళాశాల వర్గల్ లో విద్యార్థుల కోసం హెల్ప్ డెస్క్ నీ కూడా ప్రారంభించామని దీనిని సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గడ్డం భాస్కర్ రావు పేర్కొన్నారు. గత ఏడాది ఎంట్రెన్స్ ఎగ్జామ్ తో విద్యార్థుల సీట్లు భర్తీ చేయగా ఈ ఏడాది ఎలాంటి ఎంట్రన్స్ లేకుండా విద్యార్థులను అడ్మిషన్ చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 7995076688 చరవాణిన ద్వారా సంప్రదించలని తెలిపారు.

## కూటమి పాలనలో ఎవరినీ హౌస్ అరెస్ట్ చేయలేదు

**అమరావతి ఏప్రిల్ 17:**

గతంలో వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఎక్కడికి వచ్చినా.. ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్టు చేసేవారని ఎపి హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జగన్ కాలం నాటి అరాచక పరిస్థితులు ఇప్పుడు ఎక్కడా లేవని అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో ఆమె మాట్లాడుతూ..కూటమి పాలనలో ఎవరినీ హౌస్ అరెస్ట్ చేయలేదని చెప్పారు. తిరుపతిలో పోలీసులు ఎవరినీ నిర్భందించలేదని తెలియజేశారు. ఇప్పుడు రాష్ట్రంలో గృహ నిర్భంధాల ఊసేలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరినీ హౌస్ అరెస్టు చేయలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.



## తల్లిపాల గురించి అవగాహన

- ఆర్వీఎం మెడికల్ కాలేజీ విద్యార్థినిలు

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 17 :**

ఆర్వీఎం మెడికల్ కళాశాలలోని బిఎస్సి నర్సింగ్ నాలుగవ సంవత్సరం విద్యార్థినిలు తల్లి పాల అవగాహన పై పరిశోదనలో భాగంగా గురువారం గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అప్పుడే పుట్టిన బిడ్డ లకు తల్లి పాల గురించి విద్యార్థినిలకు పరిశోదన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ సమక్షంలో బాలింతల వార్డులో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ తల్లిపాల అవగాహనపై పరిశోధన విషయం ఎంతో ముఖ్యమైనదని ఎందుకనగా బాలింతలకు ఇలాంటి వాటిపై పరిశోధనలు చేయడం వలన వారి యొక్క సాధారణ జ్ఞానంతో పాటు ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఎస్సి నర్సింగ్ నాలుగో సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి డిమాండ్



**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో గ్రామీణ ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. పరవాడ మండలం భరణికం గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని పథకాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని , ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం పని ప్రదేశంలో నిరసన కార్యక్రమం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం గని శెట్టి మాట్లాడుతూ రూ 600 రోజుకి వేతనం చెల్లించాలని పే స్లిప్పులు ఇవ్వాలని గని శెట్టి డిమాండ్ చేశారు. చేసిన పనులకు మండలంలో రెండు కోట్ల రూపాయలు బిల్లులు చెల్లించక పోవడంతో కూలీల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం తక్షణమే సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూలిలకు సకాలంలో బిల్లులు చెల్లించడం లెదన్నారు గత మూడు సంవత్సరాలుగా బడ్జెట్లో నిదులకు కోత విదించి మేటిరియల్ చార్జీలు పెంచేసారని తెలిపారు దింతో ముందుగా కాంట్రాక్టర్లుకు బిల్లులు ముందు చెల్లించి కూలీలను తర్వాత చెల్లిస్తున్నారని తెలిపారు, 40 శాతం సమ్మర్ ఎలవెన్సులు అధికంగా చెల్లించాలన్నారు. పని ప్రదేశంలో మెడికల్ కిట్లు, టెంటు, మంచినీరు, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తట్టా, పారా, గునపాపం టెంట్లు వంటి వాటికి కోత పెట్టారని తెలిపారు. రవాణా చార్జీలు కూడా ఎత్తివేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలను కార్మికులు అడ్డుకోవాలని గని శెట్టి పిలుపునిచ్చారు. కేటాయిస్తున్న నిధులు కూడా 2019 20 లో 71 వేల కోట్లు కేటాయించగా 2024 కి వచ్చేసరికి పెంచకపోగా రూ 68వేల కోట్లకు తగ్గించారు. ఉపాధి హామీ కార్మికులు ఐక్యంగా పోరాడి పథకాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, పార్వతి, అప్పల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీల ఏర్పాటు

- జన్మదినాన్ని పురస్కరించుకొని బెంచీలు ఏర్పాటు

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండ పట్టణంలోని ప్రయాణికులు ప్రజల సౌకర్యం బస్సు సెంటర్ ల వద్ద బెంచీలను ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ తెలిపారు. గురువారం పట్టణంలోని కొండలరావు బంగ్లా, ప్రభుత్వ ఆసుపత్రి, కోర్టు ,ప్రాంతాల లో బెంచీలను తన తండ్రి వస్కుల ముత్యాలు జ్ఞాపకార్థం కుమారుడు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ఆయన సతీమణి శ్వేతల జన్మదినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మదినాలు జనాల మధ్యన జరుపుకోవాలని ప్రతి జన్మదినానికి అర్థం పరమార్థం చేకూరే విధంగా సామాజిక సేవ దాన ధర్మాలతోపాటు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి మానవ జీవితానికి సార్థకత చేకూరే విధంగా జరుపుకునే విధంగా ముందుకు రావాలని తెలిపారు. తన తండ్రి జ్ఞాపకార్థం తన సతీమణి పుట్టిన రోజు సందర్భంగా బెంచిలను అందించాలని తెలిపారు.

లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని సేవ ద్వారా స్ఫూర్తిని పొందే విధంగా మానవ మనుగడ కొనసాగాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి సముద్రాల ప్రభాకర్ ,ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ ,డాక్టర్ పిజె శ్యామ్ సన్, వనం శ్రీనివాసులు ,నీల బుచ్చయ్య , జగిని కృష్ణయ్య,కుంచకూరి లక్ష్మణ్, ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహన్, నారాయణ సింగ్ , తిప్పర్తి రుక్మారెడ్డి, కర్నాటి గోవర్ధన్, ఎస్. రామ్మో చౌహన్, రఘు , వేణుగోపాల చారి, అవునూరి వెంకటేశ్వర్ రావు,పున్న వెంకటేష్,చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లిలో యథేచ్ఛగా హరితహారం మొక్కల నరికివేత

- జరిమానాలతో సరిపెడుతున్న వైనం
- పచ్చదనాన్ని కాపాడాలంటున్న ప్రజలు

**జయభేరి, మేడ్చల్ :**




గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ లో హరితహారం మొక్కలకు రక్షణ కరువు అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. తెలంగాణ ను ఆకుపచ్చ రాష్ట్రంగా మార్చి భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అధికారుల పర్యవేక్షణ లోపంతో అభాసుపాలవుతుంది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో తరుచు ఏదోఒక చోట హరితహారం మొక్కలను ఇష్టానుసారంగా నరికివేస్తున్నారు. ఏప్రిల్ 5వ తేదీన అయోధ్య చౌరస్తాలో రోడ్డు ప్రక్కన నాటిన మొక్కలను కొందరు వ్యక్తులు జేసిబి తో చదును చేసే నెపంతో వందల మొక్కలను నేలమట్టం చేశారు. ఇదిలా ఉండగా ఏప్రిల్ 17న జ్ఞానపూర్ లోని ఓ వెంచర్ లో అనేక మొక్కలను విచక్షణ రహితంగా నరికివేశారు. మరోపక్క విద్యుత్ శాఖ అధికారులు ఏపుగా పెరిగున చెట్లను కరెంట్ తిగలకు అడ్డుగా ఉన్నాయని చెట్ల కొమ్మలను తొలగిస్తామని ఏకంగా చెట్ల మొదల్లా వరకు నరికివేస్తున్నారు. ఎండాకాలంలో వాహనదారులకు, బాటసారులకు అలసట నుండి దూరం చేస్తూ మంచి నీడను అందించే చెట్లను ఇలా ఏదోఒక నెపంతో తొలగిస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంచడానికి చేపట్టిన హరితహారం కార్యక్రమానికి అర్థం లేకుండా పోతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆరోపిస్తున్నారు.

### జరిమానాలతో సరిపెడుతున్న వైనం..

రాష్ట్ర ప్రభుత్వం కోట్లు ఖర్చు చేసి నిర్వహిస్తున్న హరితహారం కార్యక్రమంలో మొక్కల ఆలనా పాలనా చూడాల్సిన అధికారుల పానీతిరు పలు విమర్శలకు తావిస్తోంది. పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్ తరాల కోసం పచ్చదనాన్ని పెంచేందుకు కంకణం కట్టుకున్న గత ప్రభుత్వం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిదిలోని అనేక చోట్ల పండ్లు, పూలు, నీడనిచ్చే మొక్కలను పెంచుతూ నిరంతరం వాటికి ట్యాంకర్ల ద్వారా నీరందిస్తూ ప్రతి వర్షాకాలంలో మొక్కలు నాటేందుకు వివిధ శాఖల అధికారులను భాగస్వాములను చేశారు. ఖాళీ ప్రదేశాలు, పొలం గట్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడాన్ని పండుగలా చేపట్టారు. నాటిన మొక్కలకు నీరందించే బాధ్యతను మున్సిపాలిటీ సిబ్బంది చేపట్టేలా చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా హరితహారం మొక్కల సంరక్షణ విషయంలో సిబ్బంది అలసత్వం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ఒకే నెలలో రోడ్డు చోట్ల పచ్చని మొక్కలను నేలమట్టం చేసే వరకు అటువైపు చూడకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం హరితహారం మొక్కల పెంపకం కోసం లక్షలు ఖర్చు చేస్తుంటే ఎదిగిన మొక్కలను, చెట్లను ఇష్టానుసారంగా నరికివేస్తున్న వారికి వేలలో జరిమానాలు విధిస్తూ చేతులు దులుపుకుంటున్నారని దీనివల్ల ప్రభుత్వానికి నష్టమే తప్ప లాభం లేదని స్థానికంగా చర్చకు దారితీస్తోంది. ఏదిఏమైనా చేతులు కాలాక ఆకులు పట్టుకోవడం కంటే నష్టం జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకొని మొక్కల నిర్వహణ ఉండాలని పలువురు సూచిస్తున్నారు.



# వీరమల్లు కోసం యాక్షన్ కొరియోగ్రఫీ



'హరిహర వీరమల్లు' సినిమా కోసం పవన్‌కల్యాణ్ ఓ పాట పాడిన విషయం తెలిసిందే. 'మాట వినాలి గురుడా మాట వినాలి..' అంటూ సాగే ఈ పాట ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో బాగా వైరల్ అవుతోంది. రీసెంట్‌గా ఈ సినిమాలోని ఓ యాక్షన్ సీక్వెన్స్‌కు పవన్‌కల్యాణ్ యాక్షన్ కొరియోగ్రఫీ కూడా చేశారట. ఈ విషయాన్ని చిత్ర దర్శకుడు జ్యోతికృష్ణ స్వయంగా తెలియజేశారు. ఈ మూవీలో ఆరు యాక్షన్ సీక్వెన్సులు ఉన్నాయని, వాటిలో కీలకమైన ఓ యాక్షన్ సీక్వెన్స్‌ను పవన్‌కల్యాణ్ స్వయంగా రూపొందించారని ఆయన తెలిపారు. 20 నిమిషాలు సాగే ఈ యాక్షన్ ఎపిసోడ్ సినిమాకే హైలైట్ కానుందని జ్యోతికృష్ణ తెలిపారు. '1100మంది పాల్గొన్న ఈ ఎపిసోడ్ కోసం పవన్ చాలా కష్టపడ్డారు. ఇంటర్నేషనల్ కొరియోగ్రాఫర్స్‌తో డిస్కస్ చేసి ఈ ఎపిసోడ్‌ని ఆయన డిజైన్ చేశారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు స్టూడియోలో ఈ ఎపిసోడ్‌ని షూట్ చేశాం' అని జ్యోతికృష్ణ చెప్పారు. ఈ సినిమా ఫస్ట్ పార్ట్‌ని మే 9న విడుదల చేసేందుకు మేకర్స్ శతవిధాలా ప్రయత్నిస్తున్నట్టు సమాచారం. నిధి అగర్వాల్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బాబీడియోల్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహీ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంస, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఎ.ఎం. రత్నం, నిర్మాత: ఎ.దయాకర్, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.



# బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి

దీక్షిత్‌శెట్టి హీరోగా నటిస్తున్న చిత్రం 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి'. తెలుగు, కన్నడ భాషల్లో క్రైమ్ కామెడీ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు. అభిషేక్ ఎమ్ దర్శకుడు. బృందా ఆచార్య కథానాయికగా నటిస్తున్నది. హెచ్ కె ప్రకాష్ నిర్మాత. గురువారం ఈ సినిమాలోని 'హర ఓం..' అంటూ సాగే తొలి గీతాన్ని విడుదల చేశారు. జుదాన్ శ్యాండీ స్వరపరచిన ఈ పాటను మంగ్లీ ఆలపించారు.
బతుకుపై ఆశను తెలియజేస్తూ ఆధ్యాత్మిక భావాలతో ఈ పాట సాగింది. 'ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించింది. వినూత్నమైన కాన్సెప్ట్‌తో రూపొందిస్తున్న కామెడీ థ్రిల్లర్ ఇది. కథలోని మలుపులు ఆకట్టుకుంటాయి' అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: జుధాన్ శ్యాండీ, రచనదర్శకత్వం: అభిషేక్ ఎమ్.



# సమంతకు షాకిచ్చిన అమెజాన్..

గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా లీడ్‌లో తెరకెక్కిన అమెరికన్ వెబ్ సిరీస్ సిటాడెల్. హాలీవుడ్ స్టార్ రిచర్డ్ మాడెన్, ప్రియాంక చోప్రా జంటగా నటించారు. న్యూటన్ థామస్ జెస్సికా ఇద్దరూ దర్శకత్వం వహించారు. ఇక ఈ సిరీస్‌కు ఇండియన్ వర్షన్‌గా... సిటాడెల్ హనీ బన్నీ సిరీస్‌ను తీసుకొచ్చింది ప్రైమ్. దీనికి రాజ్ అండ్ డీకే డైరెక్టర్స్ కాగా... సమంత అండ్ వరుణ్ దావన్ హీరో హీరోయిన్లుగా నటించారు. అయితే ప్రైమ్‌లో డీసెంట్ హిట్ టాక్ తెచ్చుకున్న ఈసిరీస్ కు సీక్వెల్ వస్తుందనే ఇన్నాళ్లు అనుకున్నారు సమంత అండ్ సమంత ఫ్యాన్స్ కూడా.. ! కానీ కట్ చేస్తే.. ఈ సిరీస్ సీక్వెల్‌కు సంబంధించి ఇప్పుడో షాకింగ్ నిర్ణయం తీసుకున్నట్ట అనౌన్స్ చేసింది ప్రైమ్ టీం. తాజాగా దీనికి సీక్వెల్ నిలిపివేస్తున్నట్లు అమెజాన్ ప్రైమ్ వీడియో ప్రకటించింది. సిటాడెల్ ఇండియన్ వర్షన్‌తో పాటు ఇటాలియన్ వర్షన్ సిటాడెల్: డయానా సీక్వెల్స్ ఆపేసి, బదులుగా వీటిని ఒరిజినల్ సిరీస్‌లో విలీనం చేసినట్టు అఫీషియల్‌గా చెప్పింది. 2026లో రెండో సీజన్‌ను ముందుకు తీసుకొస్తాం అంటూ అనౌన్స్ చేసింది. దీంతో సమంతకు బిగ్ ఝలక్ తగిలినట్లైందనే కామెంట్ నెట్టింట వస్తోంది.



# అందం ఈమె రూపం..

తన అందం, అభినయంతో కుర్రకారు మనసు దోచేయడం ఈమె ప్రత్యేకత. తెలుగు సినిమాల్లో హీరోయిన్‌గా, సహాయనటిగా ఎన్నో సినిమాల్లో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. తెలుగమ్మాయిగా తనకంటూ ఇండస్ట్రీలో ఓ మంచి గుర్తింపును సంపాదించుకుంది ఈ వయ్యారి. ఆమె ఎవరో కాదు.. ఓరుగల్లు పిల్ల ఈషా రెబ్బ. 19 ఏప్రిల్ 1990 తెలంగాణలోని చారిత్రాత్మక నగరం వరంగల్ లో ఓ తెలుగు హిందూ కుటుంబంలో జన్మించింది అందాల భామ ఈషా రెబ్బ. ఈమె పెరిగింది మాత్రం హైదరాబాద్ నగరంలోనే. ఈ వయ్యారి వరంగల్ హయ్యర్ సెకండరీ స్కూల్ లో పాఠశాల విద్యను అభ్యసించింది. మాస్టర్స్ అఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (MBA) లో డిగ్రీ పట్టా పొందింది. 2012లో లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాతో తెరంగేట్రం చేసింది. అయితే హీరోయిన్‌గా కెరీర్ మొదలైంది మాత్రం ఇంద్రగంటి మోహన్ కృష్ణ దర్శత్వంలో వచ్చిన అంతక ముందు సినిమాతో.. ఇందులో సుమంత్ అశ్విన్ హీరో. తర్వాత రొమాంటిక్‌కామెడీ చిత్రం అమీ తుమీలో కథానాయకిగా మెప్పించింది. ఇందులో ఆమె నటనకు విస్తృత స్పందన లభించింది. మూడు అవార్డులు కూడా లభించాయి. మాయా మాల్, దర్శకుడు, అ, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. తర్వాత ఎన్టీఆర్ హీరోగా వచ్చిన అరవింద సామెత వీర రాఘవ నుంచి సెకండ్ హీరోయిన్‌గా మారింది ఈ వయ్యారి. తర్వాత కొన్ని చిత్రం కూడా సెకండ్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది ఈ వయ్యారి భామ. 2023లో మామా మశ్చీంద్రలో మరోసారి కథానాయకిగా కనిపించింది. 3 రోజెస్, పిట్టా కథలు, మాయ బజార్ ఫర్ సేల్, దయ వంటి వెబ్ సిరీస్ ల్లో కూడా నటించింది. ప్రస్తుతం 3 రోజెస్ సీజన్ 2లో నటిస్తుంది.



# అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి ట్విట్టర్ రివ్యూ,..

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి కీలక పాత్రలో నటించారు. ఈ మూవీలో విజయశాంతి కళ్యాణ్ రామ్ తల్లిగా కనిపించనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, టీజర్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అర్జున్ సన్ ఆఫ్ వైజయంతీ సినిమాను ఎన్టీఆర్ ఆర్ట్స్, అశోకా క్రియేషన్స్ బ్యానర్లపై నిర్మాతలు అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలసు నిర్మించారు. శ్రీనివాస్ ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 18వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ ఇక ఇప్పటికే ఈ సినిమా ప్రీమియర్స్ పడ్డాయి. ఈ సినిమా చూసిన అభిమానులు తమ అభిప్రాయాన్ని పంచుకుంటున్నారు.
మదర్, సన్ మధ్య కథ మంచి సెటప్ మొదలైంది. కొన్ని సీక్వెన్సెస్ బాగున్నాయి అని కొందరు, కళ్యాణ్ రామ్ యాక్షన్ అదరగొట్టారని, విజయశాంతి యాక్షన్ బాగుందని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. పోలీస్ రోల్‌లో చాలా రోజు తర్వాత కల్యాణ్ రామ్ కనిపించాడు. కొన్ని సీన్లు గూస్ బంప్స్ తెచ్చేలా ఉన్నాయని కొందరు రాసుకొచ్చారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com